

కూకట్‌పల్లిలోని చిత్తారమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్



వివేకానందనగర్ డివిజన్‌లోని కనకదుర్గమ్మ దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఆయన కుటుంబ సభ్యులు



మూసాపేట్‌లో బోనాల వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత బండి రమేష్ తదితరులు



మూసాపేట్ మున్నూరు కాపు సంఘం ప్రతినిధులతో కలిసి చిత్తారమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

వైభవంగా బోనాల మహోత్సవాలు



కూకట్‌పల్లి పాపిరెడ్డినగర్ దేవాలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, చంద్రారెడ్డి తదితరులు



న్యూ రామారావునగర్‌లో కుటుంబసమేతంగా బోనాల ఉత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ కూకట్‌పల్లి ఓబీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం



ఎల్లమ్మబండలో మహంకాళి మారెమ్మ ఆలయంలో బోనాల వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత తదితరులు



వివేకానందనగర్‌లో బోనాల వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు గోపాలరావు, వేణు తదితరులు

- అమ్మవార్ల ఆలయాల వద్ద సందడిగా వేడుకలు
- బోనాలు సమర్పించిన మహిళలు
- ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన దేవతామూర్తులు

కేపీహెచ్‌బీకాలనీ/హైదర్‌నగర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): బోనాల వేడుకలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవార్లకు భక్తులు బోనాల సమర్పణతో ఆలయాలు కిటకిటలాడాయి. కేపీహెచ్‌బీ పోచమ్మతల్లి, ఆరోఫేజ్‌లోని విజయ కనకదుర్గమ్మ, రెండో రోడ్డులోని కనకదుర్గమ్మ, మూడో రోడ్డులోని నల్లపోచమ్మ, మూసాపేట్‌లోని చిత్తారమ్మ, హైదర్‌నగర్ కట్టమైసమ్మ, వివేకానందనగర్ చిత్తారమ్మ, కూకట్‌పల్లి మైసమ్మ ఆలయాల్లో బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు బారులుతీరారు. మధ్యాహ్నం ఆలయాల వద్ద అన్నసమారాధన చేశారు. కేపీహెచ్‌బీలోని అమ్మవారి ఆలయాల్లో నిర్వహించిన బోనాల వేడుకలకు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హాజరయ్యారు. అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం ఫలహార బండ్ల ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు, పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

అల్లాపూర్ డివిజన్‌లో..

అల్లాపూర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని గ్రామదేవతల ఆలయాల్లో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. తులసీనగర్ కాలనీలోని కనకదుర్గా సమేత పోచమ్మరి ఆలయంలో ఉదయం నుంచే భక్తుల కోలాహలం మొదలైంది. మహిళలు, యువతులు అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.

హైదర్‌నగర్, జూలై20(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లలో ఆదివారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు బోనాలు తీసుకొచ్చి అమ్మవార్లకు సమర్పించారు.



చిత్తారమ్మ దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించేందుకు వెళ్తున్న కార్పొరేటర్ రోజాదేవి, రంగారావు



మూసాపేట్‌లోని చిత్తారమ్మ ఆలయంలో ప్రసాదం పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు



ఆల్విన్‌కాలనీలో బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



అమ్మవారికి బోనం సమర్పించేందుకు వస్తున్న కూకట్‌పల్లి బీజేపీ బీసీ మోర్చా నేత సుదర్శన్, ఆయన కుటుంబసభ్యులు

నేడు శివపార్వతుల కల్యాణం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులోని పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. గత పది రోజులుగా ఆలయంలో పంచాయతన పూర్వక అతిరుద్ర సహిత శతచండీ సమేత నక్షత్ర నవగ్రహ యాగం నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రధాన పూజారి ప్రసన్న శర్మ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నసమారాధన, సాయంత్రం కల్యాణం అనంతరం తీర్థప్రసాదాల పంపిణీ ఉంటుందన్నారు.

నేడు భగత్‌సింగ్ నగర్‌లో 'గ్రీన్ గణేశా' వర్క్‌షాప్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): గ్రీన్ గణేశా వర్క్‌షాపును ఈ నెల 21న కేపీహెచ్‌బీ భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1లోని ప్లాట్ నంబర్ 624లో నిర్వహిస్తున్నట్లు మెడెపూడి విజయభాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ 3150 ఆధ్వర్యంలో సాయంత్రం 6.30 గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమవంతు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలకు పూజలు చేసే విధంగా భక్తులను సనద్ధం చేస్తున్నామన్నారు. కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, పర్యావరణ ప్రేమికులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

టేకు చెట్లు నరికేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



దుండగులు నరికివేసిన టేకు చెట్లు

హైదర్‌నగర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని సుభాష్‌చంద్రబోస్‌నగర్ కాలనీలో గుర్తుతెలియని వ్యక్తులు మూడు టేకు చెట్లను నరికివేశారు. దీనిపై స్థానికులు జీహెచ్ఎంసీ అటవీశాఖకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదలు విమర్శలు వస్తున్నాయి. ఎక్కడైనా టేకు చెట్లు కొట్టాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి. కానీ సుభాష్ చంద్రబోస్ కాలనీలో రోడ్డుపై ఏపుగా పెరిగిన టేకు చెట్లను నరికిన వారిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి టేకు చెట్లు కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 27, వంకాయ 23, బెండకాయ 45, పచ్చి మిర్చి 65, బజ్జి మిర్చి 67, కాకర 26, బీర 23, క్యాబేజీ 18, బీన్స్ 45, క్యారెట్ 40, గోబి పువ్వు 25, దొండ 18, చిక్కుడు 55, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 28, క్యాప్సికం 70, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 13, సొర 20, పొట్లకాయ 18, కంద 35, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-12, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడ దుంప 30, గుమ్మడి కాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

మురుగునీటి సమస్యను పరిష్కరించాలని ధర్నా

దుండిగల్, జూలై 20(ఆంధ్రజ్యోతి): బౌరంపేట గ్రామం సింహపురి కాలనీలోని బలిజవాని కుంటలో మురుగు నీరు చేరి దుర్గంధం వెదజల్లుతోందని, సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. బలిజవానికుంట 1.80 ఎకరాలు విస్తరించి ఉందని, ఆ కుంటలో మురుగు చేరుతోందని, ఈ కుంట నుంచి రామ్‌జీ కుంట వరకు నాలాను పునరుద్ధరించకపోవడంతో నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెందుతున్నాయని తెలిపారు. దోమల వల్ల రోగాలకు గురవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లలో బోర్లు వేసినా కలుషిత నీరు వస్తోందని, దీంతో నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సింహపురి కాలనీవాసులు తెలిపారు. కుంట చుట్టూ మిగిలి ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేసి, కాలనీలోని డ్రైనేజీ, రోడ్ల సమస్యలను మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.

అలా ఓపెన్ చేశారు.. ఇలా క్లోజ్ చేశారు!

- ప్రారంభించిన రెండు వారాల్లోనే మూసివేసిన ఫ్రీలెఫ్ట్
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



జేఎన్‌టీయూ చౌరస్తాలో ఫ్రీలెఫ్ట్ వద్ద రోడ్డును తవ్విన దృశ్యం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ చౌరస్తాలో ఫ్రీ లెఫ్ట్ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందోనని వాహనదారులు ఎదురుచూస్తున్నారు. హడావుడిగా ఇటీవల ఇంజనీరింగ్ అధికారులు పనులు చేసి అందుబాటులోకి తెచ్చిన రెండు వారాల్లోనే మళ్లీ మూసేశారు. ఇప్పుడు 33కేవీ టవర్, కేబుల్స్ కోసం మళ్లీ తవ్వేశారు. నాలుగు రోజులుగా వర్షం కురుస్తుండటంతో అక్కడ ట్రాఫిక్ జామ్ మరింత పెరిగింది. మరో రెండు వారాలు అయితే గాని ఫ్రీ లెఫ్ట్ అందుబాటులోకి వచ్చేలా లేదు. శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో హడావిడిగా చేసిన పనులే మళ్లీమళ్లీ చేయడంతో డబ్బు వృథా అవుతోంది. ముందు జీహెచ్ఎంసీ మూసాపేట్ ఇంజనీరింగ్ అధికారులు సీసీ వేసినదాన్ని తాజాగా టీజీఎస్‌పీడీసీఎల్ లైన్స్ విభాగం తొలగించింది. దీంతో సుమారు రూ.2లక్షల వరకు వృథా చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. డబ్బుతో పాటు సమయం కూడా వృథా చేశారని ఇరు శాఖల ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో హడావిడి చేశారే తప్ప క్షేత్రస్థాయిలో మళ్లీ పనులు చేయాలన్న విషయం ముందే తెలుసంటున్నారు.

ట్రేడింగ్‌లో నష్టపోయిన ఇద్దరి అదృశ్యం



స్వర్ణ సురేష్ చౌదరి (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బు పోగొట్టుకొని ఇంట్లో మొహం చూపించలేక ఓ యువకుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాపూర్ సొసైటీ విజేత హోమ్స్‌లో నివాసం ఉంటున్న స్వర్ణ సురేష్‌చౌదరి(28) నిరుద్యోగి. కుమారుడి బ్యాంకు అకౌంట్‌లో తన తండ్రి డబ్బులు దాచాడు. అవసరం వచ్చినప్పుడు తీసుకుందామనుకున్నాడు. ఈ నెల 18న సురేష్ అకౌంట్లోని డబ్బును తాను చెప్పిన వారికి పంపించమని తండ్రి సూచించాడు. అదేరోజు ఉదయం 11.30 గంటలకు సురేష్ ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుమారుడి వద్ద ఉన్న రెండు సెల్ నంబర్లకు ఫోన్లు చేసినా స్విచ్ఛాఫ్ వస్తున్నాయి. ఇదే సమయంలో అతని స్నేహితులను ఆరా తీయగా ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బులు పోగుట్టుకున్నట్లు తెలిసింది. ఇంత చేసి తల్లిదండ్రులకు మొహం చూపించలేకపోతున్నట్లు సమాచారం. తన కుమారుడి ఆచూకీ కనుక్కొని ఇంటికి వచ్చేలా చూడాలని సురేష్ తండ్రి స్వర్ణ శ్రీనివాసులు కేపీహెచ్‌బీ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేపీహెచ్‌బీలో మరో వ్యక్తి..



నాగార్జునరెడ్డి

హైదర్‌నగర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): షేర్లలో పెట్టుబడి పెట్టి నష్టపోవడంతో వ్యక్తి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ మైత్రి నివాస్‌లో చెందిన కె.నాగార్జున రెడ్డి(35), భార్య కామేశ్వరి నివాసం ఉంటున్నారు. నాగార్జునరెడ్డి ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకుని అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. దీంతో తరుచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో జూలై 5వ తేదీన నాగార్జున రెడ్డి తాను డ్యూటీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. ఆ రోజు రాత్రి 'నేను వెళ్లిపోతున్నాను, మీ బతుకు మీరు బతకండి, నా బతుకు నేను బతుకుతాను. నేను ఇంటికి రావాలంటే రూ.3 లక్షలు కావాలి. అప్పుడే ఇంటికి వస్తాను' అంటూ భార్యకు మెసేజ్ పెట్టాడు. అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. గతంలోనూ ఇలానే ఇంటి నుంచి వెళ్లిపోయి కొన్ని రోజుల తర్వాత తరిగి వచ్చాడని, అప్పుల బాధతోనే ఇంటి నుంచి వెళ్లిపోయాడని పోలీసులకు భార్య కామేశ్వరి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సుబ్రహ్మణ్య స్వామికి ఆడికృత్తిక పూజలు



స్వామివారికి పూజలు చేస్తున్న అర్చకుడు

ఖేల్‌కాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థానంలో ఆడికృత్తిక సందర్భంగా విశేష పూజలు, అభిషేకాలను నిర్వహించారు. శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిగాయి. నిత్యపూజలతో పాటు విశేష ఫలపంచామృతాభిషేకం, అర్చనలు, అభిషేకాలు, సుబ్రమణ్య స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పాలతో అభిషేకం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వరూపానందేంద్ర సరస్వతి పూజలు

చందానగర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): చాతుర్మాస్య దీక్షలో భాగంగా విశాఖ శారదాపీఠాధిపతి, స్వరూపానందేంద్ర సరస్వతి ఆదివారం ఆదికృత్తిక, శ్రీస్కంద సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, సభ్యులు, ప్రధాన అర్చకుడు సత్యసాయి సుదర్శనం, భక్తులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరికి పూజలు



శాకాంబరీ దేవి అలంకరణలో కన్యాకాపరమేశ్వరి

చందానగర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ హుడాకాలనీలోని కన్యాకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పంచామృతాభిషకాలు, అర్చనలు, హోమం, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులు తీసుకువచ్చిన వివిధ రకాల కూరగాయలతో శాకాంబరీగా అమ్మవారిని అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం: ఎమ్మెల్యే మాధవరం



హైదర్‌నగర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రజల సంక్షేమం పట్టించుకోకుండా కాంగ్రెస్ నాయకులు తమ అభివృద్ధిని చూసుకుంటున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నిస్తే సీఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్, కేటీఆర్‌ను తిట్టడం తప్ప మరో పనిపెట్టుకోవడం లేదన్నారు. ఆదివారం కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పక్కన పెట్టి వ్యక్తిగతంగా మాట్లాడటం, కాళేశ్వరం, ఈ కారు రేసింగ్ అంటూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర సాధన కోసం కృషి చేసి తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను తిట్టడం, ఆయన అరోగ్యం బాగోలేకపోతే చావాలని కోరుకోవడం బాధాకరమైన విషయమన్నారు. ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలను ఇబ్బందులకు గురిచేస్తూ నగరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకుని రౌడీయిజం, గుండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓట్లు వేసిన ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రౌడీయిజం చేస్తున్న వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని ఎమ్మెల్యే మాధవరం పేర్కొన్నారు.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏమి ఉన్నా ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి.గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్.రమేష్	9909732030
హైదర్‌నగర్, సీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శరవాణి, ఏఈ	7337557252

మూసాపేట్ సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇ.యు.రమేష్	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473
ఫతేనగర్- పాడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873

'చలో సెక్రటేరియట్‌ను విజయవంతం చేయాలి'

షాపూర్‌నగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న నిర్వహించే చలో సెక్రటేరియట్ పోస్టర్‌ను ఆదివారం యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. చంద్రకాంత్, బ్యాగరి వెంకటేశ్ షాపూర్‌నగర్‌లో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, చలో సెక్రెటరియేట్ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వం విద్యార్థి, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించడం వల్లే అధికారాన్ని కోల్పోయిందని వారు అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యా రంగ సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం చేస్తోందని, విద్యారంగానికి బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయిస్తామని, ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టమని ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చి 16 నెలలు అయినా నేటికీ అమలు చేయలేదని విమర్శించారు.


వివేకానందనగర్ డివిజన్‌లోని కనకదుర్గమ్మ దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తదితరులు


పెద్దమ్మతల్లిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


పెద్దమ్మతల్లిని దర్శించుకుంటున్న నాయకులు


తారానగర్ పోచమ్మ ఆలయంలో భక్తుల సందడి


ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


ఆల్విన్‌కాలనీలో బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్


మియాపూర్ అంబేద్కర్‌నగర్‌లోని పోచమ్మ ఆలయంలో భక్తులు


శివాజీనగర్ వీకర్‌సెక్షన్ కాలనీలో బోనాల వేడుకల్లో కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ తదితరులు


రాజీవ్‌గృహకల్పలో బోనాలతో ట్రాన్స్‌జెండర్స్


మక్తామహబూబ్‌పేట్‌లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు


ఎల్లమ్మబండలో మహంకాళి మారెమ్మ ఆలయంలో బోనాల వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత తదితరులు


చిత్తారమ్మ దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించేందుకు వెళ్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావు దంపతులు

వైభవంగా బోనాల మహోత్సవాలు

- అమ్మవార్ల ఆలయాల వద్ద సందడిగా వేడుకలు
- బోనాలు సమర్పించిన మహిళలు
- ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన దేవతామూర్తులు


పెద్దమ్మ తల్లికి బోనం తీసుకెళ్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

భెల్‌కాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): పోతరాజు విన్యాసాలు, మహిళల బోనాలు, తొట్టెల ఊరేగింపులతో భెల్ టౌన్‌షిప్‌లోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో బోనాల మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. వందల ఏళ్ల చరిత్రగల ఈ ఆలయం జిల్లాలోనే చారిత్రాత్మక ఆలయంగా గుర్తింపు పొందడంతో ఆదివారం వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలను సమర్పించారు. మూడు రోజుల క్రితం ప్రారంభమైన ఉత్సవాలు ఆదివారం ఘటాల ఊరేగింపుతో ముగిశాయి. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేబీరాజా, పలు విభాగాల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. సింహ వాహనంపై ఏర్పాటు చేసిన రథంపై అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించగా కోలాటమాడుతూ మహిళలు బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. దాదాపు లక్షమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై అమ్మవారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కాలనీలో పోతరాజు విన్యాసాల నడుమ ఊరేగించారు.

ఎంఐజీ కాలనీలో..

భెల్ ఎంఐజీకాలనీలోని రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, మోహన్‌గౌడ్, భాస్కర్, సంపత్, తిలావత్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కాలనీలోని ఫోర్త్‌ఫేజ్ చౌరస్తా నుంచి ఎల్లమ్మతల్లి దేవాలయం వరకు తొట్టెల ఊరేగింపు వైభవంగా జరిగింది.


పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మియాపూర్, చందానగర్ డివిజన్లలో..

మియాపూర్/చందానగర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక విశిష్టత ఉంది. అందులో భాగంగా చందానగర్, మియాపూర్ డివిజన్లలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. శివాజీనగర్ వీకర్‌సెక్షన్ కాలనీలో ఉరిటి వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పూజలు చేశారు. గంగారం, శాంతినగర్‌లో ఫలహార బండి, తొట్టెల ఊరేగింపు జరిగింది. హుడాకాలనీ జమదగ్ని రేణుక ఎల్లమ్మ, వేముకుంట నల్లపోచమ్మ, వేమన్నరెడ్డి కాలనీ, కైలాష్‌నగర్ పోచమ్మ ఆలయం, గంగారం పోచమ్మ, పాపిరెడ్డికాలనీలో పోచమ్మ, రాజీవ్‌గృహకల్ప తదితర ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు.

పోచమ్మకు ట్రాన్స్‌జెండర్స్ బోనాలు

శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డికాలనీ, రాజీవ్‌గృహకల్పలో అమ్మవారికి ట్రాన్స్‌జెండర్స్ బోనాలు సమర్పించారు. పలువురు ట్రాన్స్‌జెండర్స్ ఊరేగింపుగా నృత్యం చేస్తూ రాజీవ గృహకల్పలోని పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు తరలివచ్చారు.

సుబ్రహ్మణ్య స్వామికి ఆడికృత్తిక పూజలు


స్వామివారికి పూజలు చేస్తున్న అర్చకుడు

భెల్‌కాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థానంలో ఆడికృత్తిక సందర్భంగా విశేష పూజలు, అభిషేకాలను నిర్వహించారు. శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిగాయి. నిత్యపూజలతో పాటు విశేష ఫల పంచామృతాభిషేకం, అర్చనలు, అభిషేకాలు, సుబ్రమణ్య స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండపంలో సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పాలతో అభిషేకం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వరూపానందేంద్ర సరస్వతి పూజలు

చందానగర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): చాతుర్మాస్య దీక్షలో భాగంగా విశాఖ శారదాపీఠాధిపతి, స్వరూపానందేంద్ర సరస్వతి ఆదివారం ఆదికృత్తిక, శ్రీస్కంద సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, సభ్యులు, ప్రధాన అర్చకుడు సత్యసాయి సుదర్శనం, భక్తులు పాల్గొన్నారు.

ట్రేడింగ్‌లో నష్టపోయిన ఇద్దరి అదృశ్యం


సురేష్‌చౌదరి(ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బు పోగొట్టుకొని ఇంట్లో మొహం చూపించలేక ఓ యువకుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాపూర్ సొసైటీ విజేత హోమ్స్‌లో నివాసం ఉంటున్న స్వర్ణ సురేష్‌చౌదరి(28) నిరుద్యోగి. కుమారుడి బ్యాంకు అకౌంట్‌లో తన తండ్రి డబ్బులు దాచాడు. అవసరం వచ్చినప్పుడు తీసుకుందామనుకున్నాడు. ఈ నెల 18న సురేష్ అకౌంట్లోని డబ్బును తాను చెప్పిన వారికి పంపించమని తండ్రి సూచించాడు. అదేరోజు ఉదయం 11.30 గంటలకు సురేష్ ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుమారుడి వద్ద ఉన్న రెండు సెల్ నంబర్లకు ఫోన్లు చేసినా స్విచ్ఛాఫ్ వస్తున్నాయి. ఇదే సమయంలో అతని స్నేహితులను ఆరా తీయగా ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బులు పోగొట్టుకున్నట్లు తెలిసింది. ఇంత చేసి తల్లిదండ్రులకు మొహం చూపించలేకపోతున్నట్లు సమాచారం. తన కుమారుడి ఆచూకీ కనుక్కొని ఇంటికి వచ్చేలా చూడాలని సురేష్ తండ్రి శ్రీనివాసులు కేపీహెచ్‌బీ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేపీహెచ్‌బీలో మరో వ్యక్తి..


నాగార్జునరెడ్డి(ఫైల్)

హైదర్‌నగర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): షేర్లలో పెట్టుబడి పెట్టి నష్టపోవడంతో వ్యక్తి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ మైత్రి నివాస్‌లో చెందిన కె.నాగార్జున రెడ్డి(35), భార్య కామేశ్వరి నివాసం ఉంటున్నారు. నాగార్జునరెడ్డి ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకుని అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. దీంతో తరుచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో జూలై 5వ తేదీన నాగార్జున రెడ్డి తాను డ్యూటీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. ఆ రోజు రాత్రి 'నేను వెళ్లిపోతున్నాను, మీ బతుకు మీరు బతకండి, నా బతుకు నేను బతుకుతాను. నేను ఇంటికి రావాలంటే రూ.3 లక్షలు కావాలి. అప్పుడే ఇంటికి వస్తాను' అంటూ భార్యకు మెసేజ్ పెట్టాడు. అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. గతంలోనూ ఇలానే ఇంటి నుంచి వెళ్లిపోయి కొన్ని రోజుల తర్వాత తరిగి వచ్చాడని, అప్పుల బాధతోనే ఇంటి నుంచి వెళ్లిపోయాడని పోలీసులకు భార్య కామేశ్వరి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అలా ఓపెన్ చేశారు.. ఇలా క్లోజ్ చేశారు!

- ప్రారంభించిన రెండు వారాల్లోనే ఫ్రీలెఫ్ట్‌ను మూసివేసిన అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు


జేఎన్‌టీయూ చౌరస్తాలో ఫ్రీలెఫ్ట్ వద్ద రోడ్డును తవ్విన దృశ్యం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ చౌరస్తాలో ఫ్రీ లెఫ్ట్ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందోనని వాహనదారులు ఎదురుచూస్తున్నారు. హడావుడిగా ఇటీవల ఇంజనీరింగ్ అధికారులు పనులు చేసి అందుబాటులోకి తెచ్చిన రెండు వారాల్లోనే మళ్లీ మూసేశారు. ఇప్పుడు 33కేవీ టవర్, కేబుల్స్ కోసం మళ్లీ తవ్వేశారు. నాలుగు రోజులుగా వర్షం కురుస్తుండటంతో అక్కడ ట్రాఫిక్ జామ్ మరింత పెరిగింది. మరో రెండు వారాలు అయితే గాని ఫ్రీ లెఫ్ట్ అందుబాటులోకి వచ్చేలా లేదు. శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో హడావిడిగా చేసిన పనులే మళ్లీమళ్లీ చేయడంతో డబ్బు వృథా అవుతోంది. ఇంజనీరింగ్ అధికారులు సీసీ వేసినదాన్ని తాజాగా టీజీఎస్‌పీడీసీఎల్ లైన్స్ విభాగం తొలగించింది. దీంతో సుమారు రూ.2లక్షల వరకు వృథా చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. డబ్బుతో పాటు సమయం కూడా వృథా చేశారని ఇరు శాఖల ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో హడావిడి చేశారే తప్ప క్షేత్రస్థాయిలో మళ్లీ పనులు చేయాలన్న విషయం ముందే తెలుసంటున్నారు.

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం: ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

హైదర్‌నగర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రజల సంక్షేమం పట్టించుకోకుండా కాంగ్రెస్ నాయకులు తమ అభివృద్ధిని చూసుకుంటున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నిస్తే సీఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్, కేటీఆర్‌ను తిట్టడం తప్ప మరో పనిపెట్టుకోవడం లేదన్నారు. ఆదివారం కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పక్కన పెట్టి వ్యక్తిగతంగా మాట్లాడటం, కాళేశ్వరం, ఈ కారు రేసింగ్ అంటూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర సాధన కోసం కృషి చేసి తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను తిట్టడం, ఆయన ఆరోగ్యం బాగోలేకపోతే చావాలని కోరుకోవడం బాధాకరమైన విషయమన్నారు. ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలను ఇబ్బందులకు గురిచేస్తూ నగరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకుని రౌడీయిజం, గుండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓట్లు వేసిన ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రౌడీయిజం చేస్తున్న వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని ఎమ్మెల్యే మాధవరం పేర్కొన్నారు.


శాకాంబరీ దేవి అలంకరణలో కన్యాకాపరమేశ్వరి

కన్యకాపరమేశ్వరికి పూజలు

చందానగర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ హుడాకాలనీలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పంచామృతాభిషకాలు, అర్చనలు, హోమం, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులు తీసుకువచ్చిన వివిధ రకాల కూరగాయలతో శాకాంబరీ దేవిగా అమ్మవారిని అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు శివపార్వతుల కల్యాణం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులోని పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. గత పది రోజులుగా ఆలయంలో పంచాయతన పూర్వక అతిరుద్ర సహిత శతచండీ సమేత నక్షత్ర నవగ్రహ యాగం నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రధాన పూజారి ప్రసన్న శర్మ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నసమారాధన, సాయంత్రం కల్యాణం అనంతరం తీర్థప్రసాదాల పంపిణీ ఉంటుందన్నారు.

నేడు భగత్‌సింగ్‌నగర్‌లో 'గ్రీన్ గణేశా' వర్క్‌షాప్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): ఔగ్రీన్ గణేశా వర్క్‌షాపును ఈ నెల 21న కేపీహెచ్‌బీ భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1లోని ప్లాట్ నంబర్ 624లో నిర్వహిస్తున్నట్లు మెడెపూడి విజయభాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ 3150 ఆధ్వర్యంలో సాయంత్రం 6.30 గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమవంతు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలకు పూజలు చేసే విధంగా భక్తులను సనద్ధం చేస్తున్నామన్నారు. కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, పర్యావరణ ప్రేమికులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

టేకు చెట్లు నరికేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


దుండగులు నరికివేసిన టేకు చెట్లు

హైదర్‌నగర్, జూలై 20(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని సుభాష్ చంద్రబోస్‌నగర్ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు మూడు టేకు చెట్లను నరికివేశారు. దీనిపై స్థానికులు జీహెచ్‌ఎంసీ అటవీశాఖకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదలు విమర్శలు వస్తున్నాయి. ఎక్కడైనా టేకు చెట్లు కొట్టాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి. కానీ సుభాష్‌చంద్రబోస్ కాలనీలో రోడ్డుపై ఏపుగా పెరిగిన టేకు చెట్లను నరికిన వారిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి టేకు చెట్లు కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పార్కులు

- ఎంఐజీ కాలనీ పార్కుల్లో కొరవడిన నిఘా
- నిత్యం పోకిరీల బెడద
- పార్కుల్లోకి వెళ్లాలంటేనే భయపడుతున్న స్థానికులు
- ఫిర్యాదులను పట్టించుకోని అధికారులు


ఎంఐజీ కాలనీలోని ఓ పార్కు

భెల్‌కాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): భారతీ నగర్ డివిజన్ పరిధిలోని భెల్ ఎంఐజీకాలనీలోని పార్కులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. పార్కులపై నిఘా లేకపోవడం, గస్తీలు నిర్వహించకపోవడంతో పట్టపగటే పార్కులు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయి. మద్యం, గంజాయి తాగుతూ పోకిరీలు తిష్ట వేస్తుండడంతో పార్కులకు రావాలంటే కాలనీవాసులు భయపడుతున్నారు. డివిజన్ పరిధిలో అతి పెద్ద పార్కులున్న కాలనీగా ఎంఐజీ గుర్తింపు పొందినప్పటికీ నిర్వహణలోపంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయి. పార్కుల్లో పరిస్థితి చూస్తే పాలకులు, అధికారుల నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతోంది. ఎంఐజీకాలనీ ఫేజ్-1లో ప్రజల ఆహ్లాదం కోసం ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేస్తున్న పార్కుల నిర్వహణ అధ్వానంగా ఉంది. విద్యుత్ దీపాలు లేకపోవడం, చిన్నారుల ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు పూర్తిగా విరిగి పోయి ఉన్నాయి. దీంతో పార్కులకు వచ్చేవారి సంఖ్య రోజురోజుకు తగ్గుముఖం పడుతోంది. పార్కులను అభివృద్ధి చేసి, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు ఎన్నిసార్లు నాయకులకు, అధికారులకు విన్నవించుకున్నప్పటికీ కనీస స్పందన కరువైందని వాపోతున్నారు.

అలంకారప్రాయంగా పార్కులు..

అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఆహ్లాదాన్ని అందించాల్సిన పార్కులు అలంకార ప్రాయంగా మారాయి. పచ్చదనంతో కళకళలాడుతున్న పార్కుల్లో అడుగుపెట్టాలంటే కాలనీవాసులు జంకుతున్నారు. ఎక్కడ చూసినా పాముల సంచారం, చెట్ల పొదల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుండడం ఇందుకు ప్రధాన కారణం. పార్కుల్లో కనీసం ఒక్క విద్యుత్ దీపం సైతం వెలగక పోవడంతో కొద్దిపాటి చీకటి పడితే పోకిరీలు చేరి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కాలనీలో గల ఫోర్త్ బ్యాచ్ వద్ద ఉన్న పార్కు, జి పార్కు, సొసైటీ కార్యాలయం వెనుక గల పార్కుల్లో కనీసం ఒక్క విద్యుత్ దీపం సైతం లేకపోవడంతో స్థానికులు పార్కులకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలనీలోని ప్రధాన పార్కుల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, పోకిరీలను పార్కుల్లోకి రాకుండా అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


గాంధీనగర్‌లోని నల్లపోచమ్మ ఆలయం వద్ద భక్తుల క్యూ


అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తదితరులు


కుత్బుల్లాపూర్‌లో అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు వస్తున్న మహిళలు

ఘనం.. ఆషాఢ బోనం!

- తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు
- అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్న భక్తులు
- ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బోనాల పండుగను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆషాఢ మాసం చివరి ఆదివారం సందర్భంగా కొంపల్లి, దూలపల్లి మున్సిపాలిటీలు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రేణుకా ఎల్లమ్మ, ముత్యాలమ్మ, పోచమ్మ, దుర్గమ్మ, నల్లపోచమ్మ తదితర అమ్మవార్ల ఆలయాల్లో బోనాల జాతరను వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పోతరాజుల నృత్యాలు, శివసత్తుల పూనకాల నడుమ మహిళలు బోనాలను ఆలయాలకు తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. పలు ఆలయాల వద్ద సాయంత్రం ఫలహార బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

-(కుత్బుల్లాపూర్ జోన్ బృందం, ఆంధ్రజ్యోతి)


అంబేద్కర్‌నగర్‌లో ..


నిజాంపేటలో అమ్మవారికి బోనం తీసుకెళ్తున్న మాజీ సర్పంచ్ కొలన్ తేజశ్రీ


అపురూప కాలనీలో అమ్మవారికి బోనం తీసుకొస్తున్న భక్తులు


మల్లంపేట కేవీఆర్ కాలనీలో పాలం పోచమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు


జగద్గిరిగుట్టలో పోచమ్మ ఆలయం వద్ద కమిటీ సభ్యులతో కుత్బుల్లాపూర్ బీజేపీ కన్వీనర్ శేఖర్‌యాదవ్


గాజుల రామారం డివిజన్‌లో .. బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి


నిజాంపేటలోని ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయాల్లో పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నిజాంపేట అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవి కిరణ్


నిజాంపేటలో కనకదుర్గమ్మను దర్శించుకున్న మాజీ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి


బోనం సమర్పించేందుకు వెళ్తున్న యువతి


నిజాంపేట గ్రామంలో బోనాల వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి


అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి తదితరులు


శ్రీనివాస్‌నగర్‌లో బోనం సమర్పించేందుకు వెళ్తున్న భక్తులు


వెన్నెలగడ్డ రేణుకా పోచమ్మ గుడిలో కల్లు బొండువా సమర్పించేందుకు వస్తున్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్‌గౌడ్

హోటల్ నిర్వాహకుడిపై కేసు నమోదు

పేట్‌బషీరాబాద్, జూలై 20(ఆంధ్రజ్యోతి): నిర్ణీత సమయానికి మించి అర్ధరాత్రి దాటాక కూడా హోటల్‌ను తెరిచి ఉంచిన ఓ హోటల్ నిర్వాకుడిపై పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... దూలపల్లి గ్రామంలోని ప్రధాన రహ దారి పక్కనే మంచు మోహన్ అనే వ్యక్తి విలేజ్ మండి పేరిట హోటల్‌ను నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి 2 గంటల వరకు కూడా హోటల్‌ను తెరిచి ఉంచాడు. దీంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



నూతన కార్యవర్గ సభ్యులు

లేక్‌వ్యూ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

నిజాంపేట, జూలై 20(ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్‌లోని లేక్ వ్యూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా రమేష్ , ఉపాధ్యక్షులుగా గోవిందరాజు, శాస్త్రి, ప్రధాన కార్యదర్శిగా సంజయ్, కార్యదర్శులుగా ప్రశాతంత్, శ్రీకాంత్, కోశాధికారిగా సుబ్బారావును ఎంపిక చేశారు. అనంతరం కమిటీ మొదటి సమావేశాన్ని రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. కాలనీలో భద్రతా చర్యలు, దోమల నివారణ, అంబీర్‌చెరువు సుందరీకరణ తదితర అంశాలపై చర్చించారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూఎస్ఎఫ్ఐ నాయకులు

చలో సెక్రటేరియట్‌ను విజయవంతం చేయాలి

- యూఎస్ఎఫ్ఐ

షాపూర్‌నగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న నిర్వహించే చలో సెక్రటేరియట్ పోస్టర్‌ను ఆదివారం యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. చంద్రకాంత్, బ్యాగరి వెంకటేశ్ షాపూర్‌నగర్‌లో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వం విద్యార్థి, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించడం వల్లే అధికారాన్ని కోల్పోయిందని వారు అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యా రంగ సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం చేస్తోందని, విద్యారంగానికి బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయిస్తామని, ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టమని ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చి 16 నెలలు అయినా నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో సభ్యులు సాయి, శివలు పాల్గొన్నారు.


విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూత నివ్వాలి

షాపూర్‌నగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్ మెట్‌కానిగూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తరఫున బుక్స్ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏవీ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే వారు ఎక్కువగా పేద విద్యార్థులే ఉంటారని, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకువచ్చి వారిని అన్ని విధాల ఆదుకొని ఉన్నత చదువులకు పునాది వేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తబిత, స్థానిక నాయకులు ఈగ చిన్న ఆంజనేయులు, పెద్దఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న సింహపురి కాలనీవాసులు

మురుగునీటి సమస్యను పరిష్కరించాలని ధర్నా

దుండిగల్, జూలై 20(ఆంధ్రజ్యోతి): బౌరంపేట గ్రామం సింహపురి కాలనీలోని బలిజవాని కుంటలో మురుగు నీరు చేరి దుర్గధం వెదజల్లుతోందని, సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. బలిజవానికుంట 1.80 ఎకరాలు విస్తరించి ఉందని, ఆ కుంటలో మురుగు చేరుతోందని, ఈ కుంట నుంచి రామ్‌జీ కుంట వరకు నాలాను పునరుద్ధరించకపోవడంతో నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెందుతున్నాయని తెలిపారు. దోమల వల్ల రోగాలకు గురవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లలో బోర్లు వేసినా కలుషిత నీరు వస్తోందని, దీంతో నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సింహపురి కాలనీవాసులు తెలిపారు. కుంట చుట్టూ మిగిలి ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేసి, కాలనీలోని డ్రైనేజీ, రోడ్ల సమస్యలను మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని కాలనీవాసులు డిమాండ్ చేశార

రోడ్డుపై మురుగు పరుగు

- బోనాలు తీసుకెళ్లేందుకు అవస్థలు


మురుగు నీటిలోనే బోనాలను ఎత్తుకెళుతున్న భక్తులు

పేట్‌బషీరాబాద్, జూలై 20(ఆంధ్రజ్యోతి): రహదారిలో పారుతున్న మురుగునీటిలో బోనాలను సమర్పించేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జీడిమెట్ల డివిజన్‌లోని వెన్నెలగడ్డ అపోలో ఫార్మసీ సమీపంలోని డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి మురుగు నీరు పొంగి వర్షపు నీరులా హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలోని ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లే దారి వరకు చేరింది. ఆదివారం ఆషాఢ బోనాలు చివరి వారం కావడంతో అమ్మవార్లకు బోనాలు సమర్పించేందుకు వచ్చిన రుక్మిణి ఎస్టేట్, వసంత విహార్, హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బోనాలను నెత్తిన పెట్టుకొని మురుగునీటిలోనే వెళ్లాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘం సభ్యులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత విభాగం అధికారులు వెన్నెలగడ్డలో మురుగునీటి లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు.

గంపలబస్తీ రోడ్లు అధ్వానం

- పారుతున్న మురుగు, రసాయన జలాలు
- నడిచి వెళ్లేందుకు కూడా వీలుకాక అవస్థలు


గంపలబస్తీలో రోడ్డుపై పేరుకుపోయిన మురుగు, రసాయన జలాలు

జీడిమెట్ల,జూలై 20 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలతో కుత్బుల్లాపూర్‌లోని పలు రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాల్లోని రోడ్లపై మురుగు పేరుకుపోవడంతో ప్రజలు నడిచి వెళ్లేందుకు కూడా వీలుకాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించాల్సిన జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో ఈ ప్రాంతంలో నివాసం ఉండేవారు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. నాలాలు పొంగి జీడిమెట్ల పారిశ్రామికవాడలోని కెమికల్ కంపెనీలు విడిచి పెట్టిన వ్యర్థ రసాయన జలాలు ఇళ్లలోకి వస్తుండటంతో సుభాష్‌నగర్ డివిజన్ గంపలబస్తీ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఇళ్లల్లోకి మురికినీరు, వ్యర్థరసాయన జలాలు వస్తున్నాయని స్థానిక మహిళలు వాపోతున్నారు. అధికారులు స్పందించి గంపలబస్తీలో అధ్వానంగా ఉన్న రోడ్లను ప్రజలు నడిచివెళ్లేందుకు వీలుగా తీర్చిదిద్దాలని, డ్రైనేజీ నీటిలో రసాయనాలు కలవకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.